ట్రాక్టర్లు
వ్యవసాయ & రోడ్డు
నిర్మాణపు యంత్రములు
వాల్టార్టు బ్రదర్సు

316574

ఆంధ్రపత్రిక.

కాక్రైన్ 550
ఒక పౌను టిన్ ప్యాకింగులలో, పౌను 1 కి రూ. 55 చొప్పున, కాక్రైన్ ఆస్ట్రేలియన్ 550 అమ్మబడును. కొన్ని సరుకు మాత్రమే కలదు. పరుకు అంగీకరింపబడక పోయినచో, మాకర్చు మీదనే తిరిగి తీసికొనబడును.
ఈ క్రిందివారికి వ్రాయుడు.
Venus Commercial Syndicate,
Noor Mahal,
Matunga, Bombay 19.

The Andhra Patrika, Madras. } Regd No. 1118 Vol. 33 MONDAY 16th December 1946 No. 217 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

లక్ష్యప్రకటన తీర్మానామోదానంతరం పరిషత్తు రహస్యసమావేశం

"రాజకీయహక్కుల సంపాదనకు మతము సాధనము కారాదు"

పరిషత్తు నిమ్న జాతుల సభ్యులసభలో కేంద్ర కార్మికసభ్యుడు జగ్జీవనరాం ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 14: మనము హిందువులము. హిందూమతమును వీడి అన్యమతమును స్వీకరింప గోరువారు మనలో నెవ్వరైనను ఉన్నయెడల వారు వట్టి పిరికిపందలని చెప్పవలెను' అని ఇండియాప్రభుత్వ కార్మిక శాఖ సభ్యుడు శ్రీ జగజీవన్ రామ్‌గారు నేడు గాంధిమైదానములో జరిగిన నిమ్నజాతి తరగతుల సమితిలో నుపన్యసించుచు చెప్పిరి.

ప్రజాప్రతినిధి పరిషత్ ఛైర్మన్లు తరగతి సభ్యులనేకులు సభ నలంకరించియుండిరి. సమితి ఉపాధ్యక్షుడు రఘంతదాస్‌గారు అధ్యక్షతవహించిరి.

ప్రభవాని నుద్దేశించి శ్రీ జగజీవన్ రామ్‌గారిట్లు చెప్పిరి:- హిందూమత చరిత్రను వివరించుటయు, హిందూ మతమునకును సంఘమునకును కళంకముగా పరిణమించిన వర్ణధర్మము భారతదేశములో యెట్లు చేరెనో తెలుపుటయు యిప్పటికవసరము. మనము కడబినదానిపై దృష్టినిల్పవారము కాము. భవిష్యత్తు విషయమై ఆలోచించవారము.

మతము రాజకీయహక్కులకై బేరమాడు సాధనము కాదు

క్రైస్తవ మతమునుగాని, ఇస్లామతమునుగాని స్వీకరింప గోరువారెవరు అట్లుచేయ స్వాతంత్ర్యము మీకుకలదు. మీరువెళ్లిపోవుటయే ఉత్తమము. ఎందువల్లననగా మీరువెళ్లిపోవుటవల్ల నిమ్నజాతుల యందలి కుళ్లు తొలగిపోవును. 1936 సం॥లగాయితు మీరేమిచేయుచుంటిరి. ఈ పది సంవత్సరములనుండి మీరేమి ఆలోచించుచుండిరి. మీరు ఇస్లామును యెందుకు స్వీకరింపలేదు? దాని ఆదర్శము మీకుండుట మేలు. ఏ విషయములలో మీస్థితి యెక్కువ బాగుగనున్నదో తెలిసికొనుట మేలు. మతమును నడి విశ్వాసమునకు సంబంధించిన విషయము. రాజకీయ హక్కులకై బేరమాడు సాధనముకాదు, రాజకీయ లక్ష్యములకు గానుమీరు మీమతమునుమ్మజూపరాదు.

నిమ్నజాతులను ఇతర హిందువులతో సమానముగా చూడవలెనని హిందువులకు గల హక్కుల నన్నిటిని వారికొసంగవలెనని నేను హిందువులను కోరుచున్నాను. ఇట్లు చేయని యెడల, నీతిగతులు యథాపూర్వముగా నుండు నెడల 100 సంవత్సరము కాలములో హిందూమతమునందు పెద్దయిల్లు తరగతులవారెవ్వరును వుండరు. నిమ్నజాతుల ప్రతిపత్తిని హెచ్చించుటకు వెంటనే కృషి చేయవలెనని హిందువులను కోరుచున్నాను. ప్రజాప్రతినిధి పరిషత్ సభలో మేము భవిష్యత్ భారత రాజ్యాంగమును నిర్మించుచున్నాము. భవిష్యత్ స్వతంత్ర భారతదేశములో జాతిమతవర్ణ వివక్షతలు లేక దేశప్రజలందరు సమానముగా చూడబడుదురు. ఒక తరగతివారు మరియొక తరగతిపై అధికారము నెరపుటయుండదు.'

సరిహద్దు ప్రాంతాలకు కాంగ్రెసు రాయబారవర్గం

పెషావరు, డిసెంబరు 14: సరిహద్దు రాష్ట్రప్రాంతాల కొండజాతులవద్దకు కాంగ్రెసుపక్షు మహమ్మదీయనాయకులను రెడ్ షర్ట్సువారి రాయబారవర్గ మొకటి పంపబడెను. ఈ రాయబారవర్గము కోహాట్ సరిహద్దువద్దనున్న ఖుర్రంబరకు చేరెను. అచటినుండి నిరాటంకముగా ముందుకు ప్రయాణం సాగించుచున్నదని నేడు తెలియుచున్నది.

జయకర్ వినా ఇతరులందరూ తమ సవరణల ఉపసంహరించుకోవచ్చు

ప్రస్తుత పరిస్థితులపై గాంధిజీతన అభిప్రాయాన్ని కార్యవర్గానికి తెలిపినట్లు సూచన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, డిశంబరు 14: రాజ్యాంగ పరిషత్తు ప్రస్తుత సమావేశము వచ్చే వారాంతమునకు ముగిసిపోవునని, జనవరి 6 వ తేదీనుండి, కొద్దిరోజులు సమావేశమవునని ఇక్కడ అనుకొనుచున్నారు. పండిత నెహ్రూ తీర్మానంపైన ఓటు తీసికొనబడిన తరువాత, పరిషత్తు రహస్య సమావేశం ఒకటి జరుగవచ్చు.

ఈ రహస్యసమావేశంలో వర్గీకరణ విషయాన్ని ఫెడరల్‌కోర్టుకు తీసుకుపోవడమా లేదా, అనే విషయాన్నీ, సెక్షనుల పరిషత్తులు సమావేశమై నప్పుడు లీగ్ వారు హాజరై నియమ, నిబంధనావళిని మార్చివేసి, స్వతంత్రంగా వ్యవహరిస్తే ఏమి చేయడం అనే విషయాన్నీ చర్చిస్తారని తెలుస్తున్నది.

సంస్థానాధీశుల నివేదిక, కార్యవిధానం కమిటీనివేదిక బుధవారంలోగా అందదని తెలియుచున్నది. మే 16 ప్రకటన సూచించిన పలహారకమిటీ ప్రాథమిక హక్కులకు, అల్పసంఖ్యాకులను, కొండజాతుల ప్రాం

(4 వ పేజి చూడుడు)

"భారతదేశంలో బ్రిటిష్ సేన అవసరం లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతూఉన్నవి," బెవిన్ ప్రకటన

న్యూయార్కు, డిసెంబరు 14: ఆయుధవిసర్జన తీర్మానాన్ని నేడు ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానం ప్రకారం ప్రతి రాజ్యం ఆయుధపరికరాలను తగ్గించుకోవాలి.

ఏటంబాంబు ఉపయోగాన్ని క్రమబద్ధం చెయ్యడానికి అంగీకరించే రాజ్యాలకు పూర్తిరక్షణ యివ్వాలనికూడా తీర్మానములో వుంది.

ఆయుధసామగ్రిని పరిమితంచేసి, వాని ఉపయోగాన్ని క్రమబద్ధం చెయ్యడానికై ఈ తీర్మానంలో తొమ్మిది అంశాలు వివరించబడ్డాయి. ఈ తీర్మానంపై గతరాత్రి బ్రిటిషువిదేశాంగమంత్రి ఎర్నెస్టుబెవిన్, యునైటెడ్ స్టేట్సు విదేశాంగమంత్రి జేమ్స్ బిర్నే, రష్యన్ విదేశాంగమంత్రి మొలటోవ్ దీర్ఘోపన్యాసా లిచ్చారు.

విదేశాలలోని యునైటెడ్ స్టేట్సు సైన్యాల వివరాలను ఐక్యరాజ్య సమితి సభలో బిర్నే తెలిపాడు. యునైటెడ్ స్టేట్సు సైన్యాలు చీనాలో శాంతికి భంగకరంగా లేవని చెప్పాడు. చీనాలో సైన్యాలు కేవలం జపాన్ అధీనంలోవున్న ప్రాంతాలను చీనా ప్రభుత్వానికి ఒప్పగించడానికి మాత్రమే వున్నాయనీ, పగబలాలను స్వదేశానికి తిరిగి రావలసిందిగా ఉత్తరువులు అప్పుడే జారీఅయినా యనీ కూడా చెప్పాడు.

ఆయుధవిసర్జన తీర్మానంపట్ల తన ఆమోదం తెలుపుతూ బిర్నే ఇలాఅన్నాడు. ఆయుధవిసర్జన ఏటంబాంబువంటి పెద్దపెద్ద మారణాస్త్రాలతో ఆరంభమవాలి. సర్వదేశాలు ఒడంబడికలను మన్నించాలి. ఆయుధవిసర్జనకు ఒడబడినదేశాల రక్షణకోసమై సర్వదేశాలు పరికిలనకు, అంతర్జాతీయ సమర్థనకు అనువివ్వాలి.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ తనఉపన్యాసంలో ఇలాఅన్నాడు.

బ్రిటన్ ఈ విషయమై అతిజాగ్రత్తతో మెలగుతుంది. ప్రజలకు కృత్రిమమైన శాంతిభద్రతలనుచూపి 1919 నాటి భారపాటును తిరిగి చెయ్యబోదు.

బ్రిటన్ తనబలాలను 60 లక్షలనుండి పదిలక్షలకు తగ్గించివేసింది.

తీర్మానంపట్ల బ్రిటన్ ఆమోదాన్ని ప్రకటిస్తూ, ఐక్యరాజ్యసమితి అసలుకార్యక్రమం ఇప్పుడే ఆరంభమౌతున్నది అని బెవిన్ అన్నాడు. దీనితో అన్నిదేశాల మధ్య విశ్వాసం, మైత్రి పెంపొందే అవకాశం వుంది.

మానవుడు ఎదుర్కొన్న సమస్యలన్నిటిలో ఇప్పటికి అతి ముఖ్యమైనది; అతి కష్టమైనది ఇదే.

భారతదేశములో సైన్యాలనుగురించి ప్రసంగిస్తూ అక్కడ సైన్యాలను ఉంచే అవసరం లేకుండా చెయ్యడానికి భారత సమస్యల పరిష్కారానికై బ్రిటన్ కృషి చేస్తున్నదన్నాడు.

ఇతరదేశాలలో గూడా బ్రిటిష్ సైన్యాలను తొలగించే విషయమై బ్రిటన్ ఆభ్యుదయ కరమైన వైఖరిని అవలంబించనున్నది అనికూడా చెప్పాడు.

ఆయుధ విసర్జనతీర్మానంలో అర్జెంటైనా, ఆస్ట్రేలియా, భారతదేశం, ఈజిప్టు, కెనడాలవంటి దేశాలసలహాను మన్నించనందుకు ఆస్ట్రేలియా ప్రతినిధి తనకృతజ్ఞతను తెలిపాడు.

ఈజిప్టులోని బ్రిటిష్‌సేనల విరమణ గురించి చెపుతూ ఈజిప్టు ప్రతినిధి "పరదేశములలో సైన్యాలను నిలపడానికి ఆదేశాల సమ్మతి ఒక్కటే చాలదు. అలా నిలపడం ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ను అనుసరించి జరగాలి. ఐక్యరాజ్యసమితిలో అన్నిరాజ్యాలు సర్వసమానమనీ సర్వస్వతంత్రులనీ అంగీకరించాలి.

విదేశాలలో సైన్యాలను నిలపడంఅంటే స్వదేశరక్షణఅనే మిషతో పురాతన సూత్రాలపై రాజ్యకూటాలను ఏర్పచడం అన్నమాట. ఇది ఐక్యరాజ్యసమితి సూత్రాలకువిరుద్ధం ప్రపంచశాంతికి భంగకరం.

భారత విభజనకు యే అరబ్బు రాజ్యమూ సుముఖంగా లేదు

పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఉద్ఘాటన

లండన్, డిశంబరు 14: వచ్చేసంవత్సరం భారతదేశంలో పాడ్ యిస్లామిక్ మహాసభను లీగ అధ్యక్షుడు మహమ్మదాలి జిన్నా యేర్పాటుచేయవచ్చునని పత్రికా విలేఖరులలో ఒకరు చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ విజయలక్ష్మి పండిట్ యిలా అన్నది.

"భారతదేశ విభజనకు ఒక్క అరబ్బు రాజ్యంగూడా సుముఖంగా లేదు. సమష్టి రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికివచ్చిన అన్ని అరబ్బు ప్రతినిధివర్గాలతో నేను యీ విషయమై సంభాషించాను. భారతదేశపరిస్థితుల గురించి వారు చాలా ఆందోళన చెందుతున్నట్లు తెలియజేశారు. సంపూర్ణ భారతస్వాతంత్ర్యంపైనే, అఖిలఆసియా ఖండయొక్క దాస్యవిముక్తి ఆధారపడి ఉందని వారు విశ్వసిస్తున్నారు. ఈ నాడు భారతదేశంలో రాజకీయంగాగాని, సాంఘికంగాగాని లేక శాసనరీత్యాగాని జాతి, మతవివక్షత ప్రదర్శింపబడుట లేదు." అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లండనులో నేడుజరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉద్ఘాటించింది.

కాంగ్రెస్ బ్రిటిష్ ప్రభుత్వవ్యాఖ్యను అంగీకరిస్తేనే లీగ్ పరిషత్తులో పాల్గొంటుందని జిన్నాప్రకటన

లండన్, డిశంబరు 14: "అమాత్యత్రయప్రణాళికలో నిర్వచించబడ్డ రాష్ట్ర వర్గీకరణవిధానంపై, యిటీవల బ్రిటిషు ప్రభుత్వ మిచ్చిన వ్యాఖ్యానాన్ని, కాంగ్రెసు అసందిగ్ధంగానూ, నిర్దుష్టంగానూ అంగీకరించేపక్షంలో, అఖిలభారతముస్లింలీగు కౌన్సిల్ సమావేశాన్ని నేను యేర్పాటు చేయవలసివస్తుంది. అయితే రాజ్యాంగ పరిషత్తులో లీగు పాల్గొనాలని లీగుకౌన్సిల్ నిర్ణయిస్తుందా అనేప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను" అని లీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా నేడు లండనులో జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశాడని రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రెజర్ వైటన్ వ్రాస్తున్నాడు'

పత్రికావిలేఖరుల సమావేశంలో జిన్నా చేసిన ప్రకటనలన్నీ, విలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానాలు. ముస్లింలీగు పరమలక్ష్యం పాకిస్థాన్ రాజ్యస్థాపనేనని జిన్నా పునరుద్ఘాటించాడు. "నిర్మొగమాటంగాను, సూటిగాను, భారత సమస్యపట్ల, బ్రిటను వ్యవహరించకపోతే, భారతదేశపరిస్థితులు విషమస్వరూపం దాల్చగలవని మొన్నచర్చలలో మాజీ బ్రిటిషు ప్రధాని చర్చిల్ చెప్పిన జోస్యాన్ని జిన్నా ఆమోదించాడు.

మీరుగూడా ఒకప్పుడు కాంగ్రెసువాదులేగదా? అని ఒక విలేఖరి వేసిన ప్రశ్నకు ఘాటుగా జవాబుచెబుతూ, "నేను

(4 వ పేజి చూడుడు)

భాషాప్రయుక్తరాష్ట్రసమస్య

ఇది సమయం కాదని కాంగ్రెసుపెద్దల వాదన

రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసుసలహాసంఘసభలో పటేల్‌తో పట్టాభి వాగ్వాదం

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 13: రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ సలహా సంఘంలో నిన్న తలపని తలంపుగా రాష్ట్ర పునర్విభజన తీర్మానాన్ని పురస్కరించుకొని డా॥ పట్టాభిగారికినీ మిగతా సభ్యులకూ బ్రహ్మాండమైనటువంటి వాగ్వివాదం జరిగింది.



రాజ్యాంగ పరిషత్తు ప్రారంభ సమావేశంలో ఇట్టితీర్మానాలను కేటినీ ప్రతిపాదించడానికి వీలుండదని పండిట్ నెహ్రూ అన్నమీదట చర్చ ప్రారంభమైంది. ఈ తీర్మానంవల్ల ఎన్నో ఇబ్బందులు కలుగుతవనీ, తీర్మానాన్ని ఇప్పుడు పరిషత్తులో ప్రవేశపెట్టడానికే వీలుండదనీ సభలో ఉన్న రాజ్యాంగవేత్తలకూడా వాదించారు. పూర్వపుచట్టాలలోనూ, జాయింటు పార్లమెంటరీ కమిటీ నివేదికలలోనూ, మాంటాగ్యూ చైమ్స్‌ఫర్డ్ నివేదికలలోనూ కూడా భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకు చట్టరీత్యా అవకాశములు ఏర్పాటు చేయబడి ఉన్నవని, ఈ రాజ్యాంగవేత్తలకు పట్టాభిగారు సమాధానం చెప్పారు.

88 ఏళ్లుగా తీవ్రమైన ఆందోళనజరుగుతున్నప్పటికీ దక్షిణాదిన ఉన్న రాష్ట్రాలను పునర్విభజించడానికి ఇంకొకవరకు వీలులేకపోవడమూనూ ఈవిషయములో గౌవలనినవారి సహాయ సహకారములు లభించకపోవడమ నూ శోచనీయమన్నారు. భాషాప్రయుక్తరాష్ట్ర విభజనపథ దేశమందలి ఏయే రాష్ట్రములను పునర్విభజించవలసినదీ నూతన రాజ్యాంగచట్టంలో పేర్కొనమని మాత్రమే సిఫార్సు చేసింది. విభజనకూడా ఇప్పుడే జరిగిపోవాలని, అడగలేదు. వాస్తవానికి, ఇండియా ప్రభుత్వ చట్టంలోని 46 వ సెక్షన్‌నుబట్టి చేయగలిగినదానికిమించి వీరేమీ అడగలేదు.స్వాతంత్ర్యలక్ష్యంమీద దృష్టిని ఏకాగ్రంగా లగ్నంచేయవలసిన ఈ సమయంలో, ఇటువంటి చిల్లరమల్లర విషయాలమీదికి మనస్సును పోనివ్వకూడదనీ, రాష్ట్రవిభజన చేయవచ్చేసరికే ఆయా రాష్ట్రములలోని ప్రధానదగరములు విషయం ఒక విషమ సమస్యగా పరిణమిస్తుందనీ, ఇవన్నీ ఆటుంచి మే 16 వ తేదీ ప్రకటనను ముఖ్యంగా పాటించవలసి ఉంటుందనీ, కాబట్టి కొత్తరాజ్యాంగచట్టం అమలులోకి వచ్చేవరకూ ఈ సంగతే ఆలోచించకూడదనీ, తీర్మానానికి విముఖంగా ఉన్నవారు వాదించారు. రాజ్యాంగ పరిషత్తు ప్రారంభ సమావేశంలో ముస్లింలీగు పాల్గొనకపోవడమే స్వాతంత్ర్యానికి ఒక అవరోధంగా పరిగణింపబడవప్పుడు, ఇంత అల్ప సమస్య స్వాతంత్ర్యానికి ఏ విధంగా ఆటంకమౌతుందో అర్థంకాకుండా ఉన్నదని తీర్మానానికి సుముఖంగా ఉన్నవారు జవాబు చెప్పారు. రాజ్యాంగ పరిషత్తు సమావేశమూ ఉండగానే పరిషద్దు నిర్ణయసంఘమూకూడా సమావేశం కావాలని తాము తీర్మానంలో కోరియుండలేదనీ, రాజ్యాంగ చట్టం ఆమోదింపబడి భారతదేశం బ్రిటను ఒడిబడికపత్రంమీద సంతకాలు చేసుకున్నతరువాతనే వోటింగుహక్కు కమిటీలు (ఫ్రాంచైజ్ కమిటీ) నియోజకవర్గాల కమిటీలు (ఎలెక్టరేట్ కమిటీ) మొదలైన కమిటీలు సమావేశమయ్యేటట్లయితే వాటితోపాటు సరిహద్దు నిర్ణయసంఘాలుకూడా సమావేశం కావాలని మాత్రమే అడిగామనీ, వారు విస్పష్టం చేశారు. ఇక ప్రతిపక్షంవారు చెప్పిన మూడో అభ్యంతరానికి వద్దాము. రాజ్యాంగపరిషత్తు ప్రతివిషయంలోనూ మే 16 వ తేదీ ప్రకటనకు కట్టుబడిఉండాలనీ, ఒకవేళ పూర్తిగా కట్టుబడి ఉండకపోయినా కనీసం దానిని ప్రాతిపదికగా నైనా స్వీకరించాలనీ, కాబట్టి ప్రస్తుత రాష్ట్రాల సరిహద్దులను కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చేవరకూ మార్చడానికి వీలులేదనీ, వీరు చెబుతున్నారు. కానీ 'ఏ' గ్రూపులో రాష్ట్ర పునర్విభజన చేయడంవల్ల అమాత్యత్రయ పథకానికి ఏ మాత్రమూ భంగంకలగదనీ, కూట రాజ్యాంగంలోంచి విడిపడగోరెడి రాష్ట్రాలు సెక్షన్ బి. సి. లలో మాత్రమే ఉంటవనీ, కాబట్టి, 'ఏ' గ్రూపుకు సంబంధించినంతవరకూ ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరమూ ఉండడానికి వీల్లేదనీ దీనికి సమాధానం కాబట్టి, రాష్ట్రపునర్విభజన సూత్రాన్ని స్థూలంగా ఆమోదించి, ఏ యే రాష్ట్రాలను పునర్విభజించవలసిందీ మొదలైన వివరములను నిర్ణయించే అధికారమును ఆయాగ్రూపులకు వదిలివేయవలసిందనీ, ఈ పద్ధతిని అవలంబించినట్లయితే ఎటువంటి పేచీకీ అవకాశం ఉండదనీ తీర్మానానికి సుముఖంగా ఉన్నవారు చెప్పారు. ఒకవేళ సెక్షన్ ఏక కూటరాజ్యాంగం ఏర్పరచినట్లయితే, అందులోంచి విడిపడగోరే రాష్ట్రమేదీ ఉండదు. కాబట్టి రాష్ట్ర సరిహద్దులను మార్చకూడదన్నవాదం ఇక్కడ వర్తించదు. అదీగాక, సరిహద్దు నిర్ణయ సంఘములను, రాజ్యాంగ చట్టం తయారుకాక మునుపే ఏర్పాటు చేయమని అడగలేదు. సర్ సామ్యూల్ హోరు బ్రిటిషు ప్రభుత్వమూ, భారత ప్రభుత్వ చట్టంలోని 46 వ సెక్షన్లు ఏర్పాటు చేయగలిగిన అవకాశాన్ని సర్వాధికార సమన్వితమైన రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయజాలదనడం సమంజసం కాదు. ఈ తీర్మానము విషయమై అంత్య నిర్ణయం చెయ్యడానికి ఒక చిన్న ఉపసంఘం ఏర్పాటు చేయబడుతుందనీ, డా॥ పట్టాభి, శంకర్‌రావ్ దేవ్, సర్ అల్లాడి, ప్రఫుల్లఘోష్, డా॥ శ్యామాప్రసాద్ ముఖర్జీ, డా॥ జయకర్, మున్షీ, గోపాలస్వామి అయ్యంగార్, ఈ ఉపసంఘమునకు సభ్యులుగా నియమింపబడవచ్చునని అనుకుంటున్నారు.

తీర్మానాన్ని గురించి చర్చ దాదాపు 8 గంటల సేపు జరిగింది. భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనకు ప్రతికూలు లైనవారు ఈ తీర్మానాన్ని నిరోధించడానికి న్యాయశాస్త్రరీత్యానో అభ్యంతరాలు చూపిస్తు ఎన్నో అభ్యంతరాలు ఉన్నవని చూపిస్తున్నారు; తీర్మానమును కూలదోయ్యడానికి చేతనైన ఎత్తులన్నీ వేస్తున్నారు.

ఈతీర్మానమును ప్రవేశపెట్టినట్లయితే, సభలో అనేక సవరణలూ ఇంకా అనేక కొత్తతీర్మానాలూ ప్రతిపాదించబడవచ్చునని, స్వాతంత్ర్యపురోగమనానికి ఇవి ఆటంకమౌతుందనీ నెహ్రూ అన్నమాటలకు, జవాబుచెబుతూ, తాను తాత్కాలిక ప్రభుత్వంలోగాని, కార్యవర్గంలోగాని ఉన్న ఏసభ్యులకీ స్వాతంత్ర్యోద్యమంలోగాని, జేలక్తిలోగాని తీవ్రమైనవి రాష్ట్ర పునర్విభజన విషయంలో తాను కేవలం ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలింపజేస్తున్నాననీ, డా॥ పట్టాభిగారు ఆవేశంతో అన్నారు.

కొత్తరాష్ట్రాలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వప్రకటనలో అవకాశం కల్పించ

(4 వ పేజి చూడుడు)

జిన్నా ప్రయాణం

లండన్, డిసెంబరు 15: జిన్నాగారు ఈ ఉదయం విమానంలో ఇక్కడినుంచి స్వదేశానికి బయలుదేరారు. వీరు సభ్యమాట్లాలో మజిలీ చేస్తారు.

ప్రకటన
శ్రీ ఆంధ్రగానకళా పరిషత్తువారు
రాజమహేంద్రవరములో
"శ్రీ త్యాగరాజ శత వార్షికోత్సవములు"
11-1-47 లగాయతు 15-1-47 వరకు జరిగించుచున్నారు.
శ్రీ త్యాగరాజ నిధికిన్ని, ఉత్సవములకున్నూ, విరాళముల నిప్పించవలెననిన్ని, ఎల్లరు విచ్చేసి జయప్రదముగా జరిగించవలెననిన్ని కోరదమయినది.
కాంత్రేగుల జగన్నాథరావు గోపాలరావు, అడ్వకేటు,
కార్యదర్శి శ్రీ కోశాధిపతి.

పూలవనము

"GARDENING"

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు రు 8-0-0
12 ప్యాకెట్లు ఇంగ్లీషు కూరగాయలు 3-0-0
16 ప్యాకెట్లు స్వదేశీ కూరగాయలు 2-0-0
12 రకాలు రోజా అంట్లు రు 6-0-0
12 రకాలు గ్రోటకెలు రు 6-0-0
12 పండు అంట్లు రు 12-0-0
12 రకాలు పుష్పపు అంట్లు రు 6-0-0

వీయం. దేవప్పా అండ్ సన్స్,
నర్సరీస్టు, సికింద్రాబాదు సిటి.

ప్రకటన

మహనీయ గురజాడ అప్పారావు గారి పుస్తకములు 1946 జూన్ 22 శుక్రవారం నాడు శ్రీ నుద్దాటి అప్పారావుగారి కుమారుడు జి. వి. రామదాసుగారు ప్రజాశక్తి ప్రచురణాలయం పేట్ ట్రాయించియిచ్చిన కాపీలైన ట్రాన్సఫర్ ఖరారునామా క్రింద మహాకవిగారి పుస్తకాల న్నిటిని ప్రాత ప్రతులైతేనేమి, యిదివరకు అచ్చులయినవైతేనేమి, అన్నిటినీ అచ్చు వేయించి ప్రచురించుటకు పూర్తిహక్కు ప్రజాశక్తి ప్రచురణాలయమునకు ట్రాన్సఫరు చేయబడినది. కాన ఆ మహాకవిగారి పుస్తకములు దేనినీ ప్రజాశక్తి ప్రచురణాలయమునకు తప్ప తదితరులు తెలిసికానీ అచ్చు వేయుటకుగానీ ఏ విధంగానైనా ప్రచురించడానికిగాని ఏలాటివాళ్ళకు లేవని యింకుమూలముగా ప్రకటించబడుచున్నది.

పై హక్కులు ఈ క్రింద వివరించిన పుస్తకములు:—

(1) నగ్నజ, (2) కొండుభట్టీయం, (3) మాటామంతీలోని కొన్ని వ్యాసాలు, శ్రీ కిశోరి రంగాచార్యులుగారికి 24 ఫిబ్రవరి 1954 వరకూ అచ్చువేసి ప్రచురించుటకు మహాకవిగారే హక్కు కల్పించారు. కాబట్టి వీటినిమాత్రం ఆ తేదీవరకు శ్రీ కిశోరి రంగాచార్యులవారు ప్రచురించవచ్చును. తరువాత వీటిని ప్రచురించేహక్కు కూడా ప్రజాశక్తి ప్రచురణాలయానికే చెందుతుంది. ఇట్లు,

నూనెజరు,
ప్రజాశక్తి ప్రచురణాలయం,
బెజవాడ.

ప్రకటన

అమలాపురం సబుకోర్టులో

అసలు యిలాకా O. P. 32/46

పిటిషనర్లు సమయమంతుల రాధాకృష్ణారావు వగయిరా.

రెస్పాండెంట్లు బంగారు వెంకటనుబ్బమ్మ వగయిరా.

లేటు సమయమంతుల సత్యనారాయణగారు తాలూకు The Prudential Assurance Company Ltd., 2. Bharat Insurance Co., వారివల్ల 4759.12-9 అందుల బోనస్సు పడ్డి వగయిరాలు వసూలుచేయుటకు పిటిషనర్లు వారి సత్యపు వర్షి ఫికేట్లు యిప్పించుమని దాఖలు చేసిన పిటిషను 20-12-1946 సోమవారం వాయిదా అయివున్నది. అపీలుదారు వారు సదరు తేదీ పగలు 10½ గంటలకు హాజరయి చెప్పవలెను.

నూనెజరు సత్యనారాయణగారు,
వకీలు, అమలాపురం, 9-12-46.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నువ్వులనూనె సప్లై చేయుటకు

టెండరు

1947 జనవరి, ఫిబ్రవరి మాసములలో 500 టన్నుల నువ్వుల నూనె సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరు మీద, "GS/OR/26/XII of December 1946" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. సర్టిఫికేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్-మాస్టర్ అండ్ కాస్మెటిక్స్ వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద బంగ్లా మణిగుర్లు, పోస్టల్ అడ్రస్సు యావత్తు, రైల్వే మేనేజర్ అండ్ కాస్మెటిక్ అడ్రెసుకే పంపవలెను.

టెండరు ఫారములకుగాను చెల్లించిన ఖరీదును మేనేజర్ అండ్ కాస్మెటిక్ వల్ల యిర్చబడే అఫీషియల్ రసీదును చూపించి, దిగువపేర్కొనబడిన ఆఫీసులో టెండరు ఫారము, పరికరి సప్లయికి సంబంధించిన వివరములు సంబంధించిన బొంతయిచ్చును. టెండరు ఫారము ఒకటికి మరి టెండరుకు తిరిగి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొనే ఆఖరు తేదీ 4-1-47 సమయం 12 గంటలు.

Park Town, Madras. 15—12—46. | Dy. General Manager (Grain shops)

"సర్వాధికారసమన్వితస్వతంత్ర రిపబ్లిక్ స్థాపనే పరిషత్తులక్ష్యం"

రాజ్యాంగరచనా సభలో నెహ్రూప్రసంగం

[శుక్రవారంనాడు పండిట్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్తులో పరిషత్తు లక్ష్యమును ప్రకటించు తీర్మానాన్ని ప్రతిపాదించి, తీర్మానాన్ని ఆమోదింపవలసిందని కోరుతూ, దీర్ఘ గంభీరప్రసంగం చేశారు. ఆరోజే వారి ప్రసంగ సంగ్రహాన్ని ప్రచురించాం. పూర్తి పాఠం ఇవాట ప్రచురిస్తున్నాం.]

"మనం తయారుచేసే రాజ్యాంగంలో ఒకభాగం కాదు ఈ తీర్మానం. ఆ దృష్టితో ఈ తీర్మానాన్ని పరిశీలింపరాదు. రాజ్యాంగాన్ని తయారుచేయడానికి ఈ సభకు సంపూర్ణమైన స్వాతంత్ర్యం ఉన్నది. ఇన్నిశిక్కడా లేనివారు కొంతకాలం అయిన తరువాత వస్తే మనం తయారు చేస్తున్న ఈరాజ్యాంగాన్ని దిద్దడానికి వారికి స్వాతంత్ర్యం ఉంది. ఈతీర్మానం ఒక విధంగా సుగ్రథకంగా ఉంది. చెప్తే ఇంకకంటే చాలా ఎక్కువ చెప్పవచ్చు. లేదా ఇంతకంటే చాలా తక్కువ చెప్పవచ్చు. ఈరెండింటికి రాజీగా ఉన్నదీ తీర్మానం. ఈతీర్మానం లోన్ని ప్రధాన సూత్రాలను మాత్రం నిర్దేశించింది వాటిని ఏపక్షమూ కాదనదనీ, ఏభారతీయుడూ వాటికి అభ్యంతరం తెలుపడనీ నేను భావిస్తున్నాను.

"ఈ తీర్మానానికి, ఈ ప్రకటనకు సంబంధించిన ఒకవిషయాన్ని స్పష్టంచేయదలచాను. ఈ రాజ్యాంగపరిషత్తు ఇంక ముందు చేయబోయే పనులకుగానీ, ముందు ఈ పరిషత్తు సాగించు రాయబారాలకు గాని ఈ తీర్మానం ప్రతిబంధకం కాదు. అసలది పరిమితి పరచడం అనే మీరు అనుకుంటే ఈ తీర్మానం ఈ పరిషత్తును ఒకేఒక విషయంలో పరిమితం చేస్తున్నది. ఈ ప్రకటనలోని కొన్ని ప్రధాన సూత్రాలను సిద్ధాంతాలను మనం కట్టుబడి పోతాం. అయితే ప్రాథమిక, ప్రధానసూత్రాలు వివాదగ్రస్తమైనవికావని మాత్రం నేను విన్నవిస్తున్నాను. భారతదేశంలో ఎవ్వరూ వాటిని శంకదరకు; కాదనకూడదు. అథవా ఎవరైనా అలాకాదని ప్రతిఘటిస్తారా; అందుకు మనం సిద్ధంగానే ఉన్నాం. వారిసవాలును అంగీకరిస్తాం." (హర్షధ్వనులు)

తమ అండన్ యాత్రనుగురించి కొంచెం పరుషంగా మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఇలా గన్నారు. నాకసలు అండన్ వెళ్ళాలనిలేదు. నారలాంటి భావం ఉంటానికిగల కారణాలు మీకు తెలుసును. కాని బ్రిటిషు ప్రధాని ప్రత్యేక విజ్ఞప్తి చేసినందున వెళ్ళాను. అందరూ ఎంతో మర్యాదగా ప్రవర్తించారు. ఆదరాభిమానాలు చూపారు. అయినా భారత చరిత్రలో అత్యంత ముఖ్యమైన చాలా అసాధారణమైన ఈ సమయంలో మనం అందరి ముఖ్యంగా బ్రిటిష్ వారి సహకారం, సహకారం, ప్రోత్సాహంకోసరంతిప్పించి పోతూ ఉంటే అలాంటిదేమీ లేకుండా, తీవ్ర ఆశాభంగాన్ని పొందిన హృదయంతో లండన్ నుండి తిరిగి వచ్చాను.

"ఈమధ్య బ్రిటిషు ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు చేసిన ప్రకటనవల్ల కొత్త కష్టాలు వచ్చాయి. ఆ సంగతి మీ కందరికీ తెలుసును. ఈ అవరోధాల కల్పన నాకు కష్టం కలిగించింది. మనం ముందుకు సాగిపోతూ ఉంటే దారిలో ఆడ్డంకులు ఏర్పడినవి. అయినా ఈ ప్రతిబంధకాలు మన పురోగమనాన్ని అడ్డుకోవనీ, ఇక్కడున్నవారందరి సహకారంతోటే, ఇక్కడకు ఇంకనూ రావలసి ఉన్నవారి సహకారంతోటి మన గమ్యస్థానాన్ని చేరగలమనే ఆశిస్తున్నాను.

"ఏమైనా ఇది నాకు ఒక పిడుగు పడినట్లుగా ఉంది. నాకు చాలా బాధ కలిగించింది. సరిగ్గా మనం ముందడుగు వేసే సమయంలో ఈ ప్రతిబంధకాలు ఏర్పడినవి. లోగడ ఎన్నడూ లేనపడిన తాత్కాలికపరులు, నిబంధనలు, కొత్త భాగ్యవిధానం ఇవ్వబడు నూ శింపబడినవి. నేను ఈ సమాచారంలో ఎదురైనదాన్ని, ఋజువర్తనాన్ని ప్రశంసింపదలచలేదు. కాని ఈ సంగతి మాత్రం స్పష్టంచేయదలచాను. చేస్తున్నాను. చట్టబద్ధమైన వ్యాఖ్యానాలు ఏమైనప్పటికీ, ఒక సమయంలో, అంగులూనూ ముఖ్యముగా ఒకజాతి స్వాతంత్ర్యదీక్షలో ఉండి ఉన్నప్పుడు, చట్టం అనే కొమ్మరు పట్టుకు వేళ్లాడడం, పట్టి పెరుగు కొమ్మరు పట్టుకు వేళ్లాడినట్లే. గత అనేక సంవత్సరాలుగా, ఒక తరంవారు స్వాతంత్ర్య సంగ్రామం సాగించారు. మనం అందరం కూడా మృత్యు దేవత సమక్షానికి వెళ్లకవచ్చాం. అవసరం అయితే మళ్లా వెళ్లగలం." (హర్షధ్వనులు)

"అయినప్పటికీ ఈదీర్ఘకాలంలోకేవలం ప్రతిఘటన పోరాటం సాగించడానికీ, కేవలం నిర్మూలనం చేయడానికీగాక, నిర్మాణానికీ, నవసృష్టికీ అవకాశంరాగలదనే మనం అందరం భావించాం, ఆశించాం. నేడా సమయం ఉదయించింది. స్వతంత్ర భారతదేశంలో నిర్మాణాత్మక కార్యక్రమం సాగించడానికి అవకాశం లభించింది. ఈ నవయుగోదయంకొరకు సంతోషభరితులమై ఎదురుచూస్తూ ఉన్నాం. అలాంటి సమయంలో మన దారికి కొత్త అడ్డంకులను కలిగిస్తే మనకు ఎంతో బాధకలుగుతుంది. అయితే ఇందువల్ల ఒక విషయం విదితమౌతున్నది. అంతశృతులేమైనప్పటికీ, సమర్థులు, ప్రజ్ఞావంతులు, వివేకవంతులు ఎంచేతనో గాని వారు అధిష్ఠించిన ఉన్నత పదవులకు తగినవి ఊహలు, దృష్టివైశాల్యం చూపలేక పోతున్నారు. అది వారికి లోపించినది. మీరు ఏ ప్రజలతో అయినా వ్యవహరించ వలసివస్తే, వారిని పూర్తిగా అర్థం చేసుకోవాలి. గీతలనుండి మనకు ప్రాప్తమైన వాటిలో ఒకటి ఏమంటే భారత సమస్యను అర్థం చేసుకోవడంలో ఊహాశూన్యత, దూరదృష్టి లేమి.

"మనకు అనేకమంది సలహాలు ఇస్తూ వచ్చారు. మనకు ఎవరి సలహాలూ అవసరంలేదు. మనం ఎవరి పెత్తనాన్నీ సహించం. (హర్షధ్వనులు) భారతదేశంలో మంచిగా ఉండదలిస్తే, భారతదేశంలో స్వయం పరిపాలనదలిస్తే, భారతదేశంలో స్వయం పరిపాలనదలిస్తే ఒక మార్గం ఉంది. స్నేహభావం సహకారాపేక్ష సద్భావంతల్లనే అది సాధ్యం అవుతుంది. అన్యథాలేదైనా మన నెత్తిన రుద్దదలిస్తే, మన నెదిరికం కలిగింపదలిస్తే మనం ఏమాత్రం సహించం. (హర్షధ్వనులు).

"మనం ఎన్నికష్టాలను ఎదుర్కోవలసి వచ్చినా గతికొద్ది మాసాల్లోనూ సహకార సమరసభావం కలిగించడానికి మనం మనస్ఫూర్తిగా ప్రయత్నించాం. ముందు కూడా అలాగే చేస్తాం. మన ప్రయత్నాన్ని విరమించం. కాని ఇతరులు ఆలోచించి ముందుకు రాకపోతే అలాంటిలా భాన్ని కల్పించడం సాధ్యం కాదనుకుంటాను. అయినప్పటికీ, మనం మహాకార్యాలు చేయదలచాం కనుక, ఇకముందు కూడా సహాయ సహకార సంపాదనాకృషిని సాగిస్తామనే భావిస్తున్నాను. మనం ఆ ప్రయత్నాన్ని సాగిస్తే, మనప్రయత్నం ఫలించుతుందని కూడా నాకు నమ్మకం వుంది.

"మన దేశములో కొందరు తప్పుదారిని అనుసరించినా, మనం మన ప్రయత్నాన్ని సాగింపవలసిందే, మనం అందరం కలిసి జీవించాలి. అందరం ఈ దేశంలోనే ఉండాలి. నేడు కాకున్నా ముందు ముందైనా మనం ఒకరితో ఒకరు సహకరించవలసి ఉంది. కనుక మనం ఏతీవ్రవిమర్శనైనా కృషిచేస్తున్నామో, అట్టికృషికి విఘాతాలు కలిగింపగల సిద్ధయాలను మనం చేయరాదు.

"మనదేశీయులకు సంబంధించి, వారి సహకారాన్ని సంపాదించడానికి మనకు చేతనైనదంతా చేయాలి. కాని సహకారం అంటే యింతకాలంగా మనం దేనికొరకైతే నిలబడ్డామో, దేశం దేనికొరకైతే నిలబడాలో దాన్ని పరిత్యజించడం కాదు. (హర్షధ్వనులు) దేన్నో ఒకదాన్ని సాధించడానికి సహకారం చేయడం గాక, మన జీవితాలకు ఒక పరమార్థాన్ని కల్పించినట్టివాటిని వదలుకోవడం అవుతుంది

"ఇదిగాక మరోవిషయంకూడా చెప్పదలచాను. ప్రస్తుతం ఇంగ్లండు, భారతదేశాలు ఒకదానినొకటి అనుమానిస్తూ ఉన్నవి. ఈస్థితిలోకూడా మనం ఇంగ్లండు సహకారాన్ని కోరుతూ ఉన్నాం. బ్రిటన్ ఆ సహకారాన్ని తిరస్కరిస్తే, ఆ తిరస్కృతి భారతదేశానికి హానికరం కావచ్చు. కాని భారతదేశానికంటే బ్రిటన్‌కే ఎక్కువగానూ, కొంతవరకు యూరపు ప్రపంచానికే హానికరం అని హెచ్చరిస్తున్నాను. బ్రహ్మాండమైన మహాసంగ్రామంనుంచి బయటపడ్డాం. అప్పుడే ప్రజలు కొత్త యుద్ధాలను గురించి మాట్లాడుతూ ఉన్నారు. ప్రస్తుత పరిస్థితి అదీ. ఈ పరిస్థితుల్లో నవభారతం, నిశ్చయంగా, అపారశక్తితో పుట్టుకవస్తూఉంది. ప్రపంచ సంక్షోభంనుండి ఈ కొత్తజన్మ రావడానికి బహుశః ఇదే తగిన సమయమేనేమో? మనం రాజ్యాంగనిర్మాతలం, మన దృష్టి సృష్టంగా ఉండాలి. మనం వర్తమానకాలపు గొప్ప అవకాశాన్నీ అందుకంటే మహత్తరమైన భవిష్యత్తు అవకాశాన్నీ గుర్తించే అలోచించాలిగాని, ఈ పార్టీకిగాని, ఆ పార్టీకిగాని అల్ప క్రియాజాలను సంపాదించడానికి పడి పోరాదు.

ఈ రాజ్యాంగ పరిషత్తులో మనం ప్రపంచ రంగస్థలిమీదనే కృషిచేస్తున్నాం. ప్రపంచ దృష్టి అంతా మనమీదనే కేంద్రీకృతమైఉంది. భూతకాలం మన చేష్టలను పరీక్షిస్తున్నది. భవిష్యత్తు ఇంకా పుట్టకపోకపోయినా భవిష్యత్తుకూడా మన పనులను పరిశీలిస్తూఉంది.

"కనుక ఈ తీర్మానాన్ని మనగతాన్ని, సంక్షుభితమైన వర్తమానాన్ని, మహత్తరమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విచారించవలసిందని కోరుతూ ఉన్నాను." (హర్షధ్వనులు.)

భారతసంస్థానాలనుగురించి మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఇలాగన్నారు:

"ఈ తీర్మానంలోని రిపబ్లిక్ అన్నపదం సంస్థానాధీశ్వరులకు అతృప్తికరంగా ఉందని కొందరు నాకు చెప్పారు. ఈ పదం వారికి నచ్చకపోవచ్చును. అయితే ఈ సందర్భంలో ఒకసంగతి చెప్పదలచాను. మామటుకు నాకు రాచరికం అంటే ఇష్టంలేదు. రాచరిక క్రమంగా అంతరించిపోతూ ఉంది కూడా. అయినా ఇది నా ఒక్కడికి సంబంధించిన విషయం గాదు.

"సంస్థానాల విషయంలో మా అభిప్రాయాలు సువిదితమే. రానున్న స్వాతంత్ర్యంలో సంస్థాన ప్రజలకూ భాగం ఉండాలి. సంస్థానాల్లో ఉన్న ప్రజల, సంస్థానాల చెలువల ఉన్న ప్రజాస్వాతంత్ర్యంలో వ్యత్యాసం ఉంటం అనేమాటయాన్నే నేను ఊహించలేకుండాఉన్నాను. సంస్థానాలు సమితిభాగాలే. అనేవయాన్ని ఈ పరిషత్తు సంస్థానాధీశ్వరులతో తెల్పుకోవాలి. కాని ఆ సందర్భంలో ఈ పరిషత్తు సంస్థానాల నిజప్రతినిధులతో వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాను.

ఇలాంటి విషయాల్లో సంస్థానాధీశ్వరులతో గాని, వారిప్రతినిధులతో గాని వ్యవహారం జరపడానికి సిద్ధంగానే ఉన్నాం. కాని భవిష్యద్రాజ్యాంగాన్ని తయారుచేసేటప్పుడు, అంత్యదశలో మాత్రం బ్రిటిషు ఇండియావిషయంలో ప్రజాప్రతినిధులతో వ్యవహరించుతూ ఉన్నట్లే సంస్థానాల విషయంలోనూ ప్రజాప్రతినిధులతో వ్యవహరించాలి. (హర్షధ్వనులు)

ఇతరప్రాంతాల్లో ఉన్న స్వాతంత్ర్యానికీ, సంస్థానాల్లో ఉండే స్వాతంత్ర్యానికీ ఆటేలేదా ఉండరాదని మనం, తీర్మానించినా, అంగీకరించినా, ప్రభుత్వయంత్రం అంతటా ఒకవిధంగా ఉండాలని నేను అభిప్రాయపడుతూ ఉన్నాను. సంస్థానాల సమ్మతిలేకుండా వాటిపై తమ నిర్ణయాలను నిర్బంధంగా అమలు జరుపరాదని ఈ పరిషత్తువారు అభిప్రాయపడుతున్నారని నే ననుకోను. అలా ఊహించుకు దామనైనా నేను కోరడంలేదు. ఒక ప్రత్యేక సంస్థానంలోని ప్రజలు, రాచరిక విధానమే బాగుగా, తమకొక ప్రత్యేకరాజ్యాంగవిధానం కావాలనితీర్మానించుకుంటే దాన్నెవ్వరూ కాదనరు. వారిష్టమైన రాజ్యాంగాన్ని వారు తయారుచేసుకోవచ్చును.

బ్రిటిషు కామన్వెల్తు రాజ్యాల్లోబ్రిటిషు రిపబ్లిక్ అనే సంగతి సభ్యులు మరచిపోలేదను కొంటాను. బ్రిటిషు రిపబ్లిక్ అయినా, అనేకవిషయాల్లో ఆదేశం బ్రిటిషు కామన్వెల్తుసభ్యత్వం కలిగేఉంది. కనుక ఇది ఊహాతీతమైన విషయంగాదు. కాని ముందుముందు ఏం జరుగుతుందో నేను చెప్పలేను. నాకు తెలీదు కాని సంస్థానాల్లో ఒకవిధమైన, బ్రిటిషు ఇండియాలో మరోవిధమైన రాజ్యాంగ విధానంఉంటంతో అసంబద్ధమైనట్టిదిగాని, పరస్పర విరుద్ధమైనట్టిదిగాని ఏమీలేదు అయితే ప్రజలు సంపూర్ణస్వాతంత్ర్యం కలిగి ప్రభుత్వ నిర్వహణంలో భాగస్వాములై ఉన్నవాడే అట్టిది సంభవం.

నాకు ఇష్టం ఉందనివ్వండి, ఇష్టంలేకపోనివ్వండి. ప్రజలుగాని తమకు రాజకీయ పద్ధతే కావాలనుకొంటే, నేను ఏ విధంగానూ వారి నిర్ణయంలో జోక్యం కలిగించుకోను.

"ఈ రాజ్యాంగపరిషత్తు తన వ్యవహారనియమావళి నిర్ణయించుటకును, కమిటీలను నియమించుటకును పూనుకొని పనిసాగింపవలసియున్నది. జాతీయ స్వప్నమనోరథములకు లిఖితప్రమాణమైన స్వరూపమును చిత్రింపవలసియున్నది. మన లక్ష్యమేమో, మనము సాధింపసమర్థమైనదేదో, మనం ఏ దిశను నడకసాగించుచున్నామో, ఈ పరిస్థితులలో కూడా మనకు మనం నిగ్రహించుకోవలెను. మనపై పడు దృష్టిని విల్చి, సరిక్షించుచున్న కొట్లాట ప్రజలకొరకును, అఖిలప్రపంచం కొరకును మనము నిరూపింపకలయును.

ఈ సంకల్పంతోనే యీ సభవారి ఎదుట నేనీ తీర్మానమును ప్రతిపాదించితిని. ఇది మన నిశ్చితార్థ ప్రకటన. ఇది మన సంకల్పప్రకటన. మన దీక్షా ప్రమాణం. మనం చేసెడి ఒప్పందం. మన కందరికీ వర్తించెడి ఆత్మసమర్పణం. ఈ మహాసభవారు ఈ తీర్మానమును సంకుచిత న్యాయశాస్త్రపదవిభాగ వ్యాఖ్యానదృష్టితో వినరింపక, ఈ తీర్మాన తాత్పర్యార్థమునే గ్రహింపమని కోరుతున్నాను. శబ్దపుటల్కారాలతో ఎంతెంత గారడీయైనా చేయవచ్చును. కాని ఈ పదజాల ఇంద్రజాలంకూడా మానవహృదయాంతరార్థమునుగాని, జాతీయాత్మతత్త్వమునుగాని, పల్కించజాలదు. ఈ తీర్మానము భారతదేశ ప్రజల మనోభీష్టమును, హృదయమును ప్రతిధ్వనింపచేయుచున్నది.

ఇంతకాలంగా మనం చేసినకోసరం తపించామా, దేనికోసరం కలలు కంటున్నామో, ఇప్పుడు మనం దేన్ని సాధింప దలచామో దాన్ని ఈ తీర్మానం స్థూలంగా సూచిస్తున్నది. కేవలం ఆ భావంతోటే, ఆ అభిప్రాయంతోనే నేనీ తీర్మానాన్ని ప్రతిపాదించాను. సభవారు కూడా ఈ తీర్మానాన్ని అదే దృష్టితో పరిశీలించి చివరకు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఆమోదింప వలసిన తరుణం వచ్చినప్పుడు ఇతర మామూలు తీర్మానాల ఆమోదాన్ని సూచించడానికి చేతులు ఎత్తినట్లుగాక, ఈ పవిత్ర ప్రకటనకు, ఈ సభ సమయమునకు తగినట్లు గంభీరంగా, ఈ తీర్మాన ఫలితంగా మనపై బడు బాధ్యతల భారమును గుర్తించినవారివలె లేచి నిలబడి మన ఆమోదాన్ని తెలపాలని కోరుతూ ఉన్నాను. నిలబడి మనం ఈ ప్రమాణాన్ని తీసుకోవాలని కోరుతూ ఉన్నాను.

"ఈ నాడు మీ సభకు హాజరు కాని వారు చాలామంది ఉన్నారని మీకు తెలుసును. ఇక్కడకు రాదగినవారు, రావలసినవారు, అర్హులైనవారు ఎందరో రాలేదు. వారు రానందుకు మనం అందరం విచారించుతూనే ఉన్నాం. వీలైనంత మందిని, వివిధ ప్రాంతాలవారిని, వివిధ వర్గాలవారిని మనం ప్రారంభించిన ఈ మహాకార్యంతో కలపుకు పోదామని, ఆశించాం. మనం బ్రహ్మాండమైన కార్యాన్ని తలపెట్టాం. మనం నిర్మింపదలచిన నవభారతం ఏ ఒక వర్గానికిగాని, ఒక మతంవారికి గాని, ఒక ప్రాంతంవారికిగాని కాదుకనుక ఈ మహత్తర యత్నంలో మనం అందరి సహకారాన్నీ అర్థిస్తున్నాం. మనం నిర్మించే సౌధం దేశంలోని నలభైకోట్ల ప్రజల రక్షణ ఇవ్వగలదనీ, అని ఇవ్వాలనీ భావిస్తున్నాం; ఆశిస్తున్నాం. కనుకనే మనలో ఈ పనిలో కలిసి యుండవలసిన వారు ఇక్కడ లేనందుకు మనం ఇంతగా చింతిస్తున్నాం. వారువస్తారని, రాగలరనే నేను ఆశిస్తున్నాను. ఈ పరిషత్తుకు అందరిసహకారం, సహయోగం లభించగలదనే నమ్ముతున్నాను.

"ఈ లోపున మనం సర్వదా స్మృతిపథంలో ఉంచుకోవలసిన విషయం, బాధ్యతతో నిర్వహింపవలసిన విధి ఒకటి ఉంది. ఈ సభలో ఈనాడు హాజరుగలేని వారికి సంబంధించింది అది. మనం ఇక్కడ ఏ ఒక పక్షంకోసరంగాని, ఏ ఒక వర్గం కోసరంగాని స్వల్ప, అల్ప ప్రయోజనాలను సాధించడానికి, సాధించుకోవడానికి చేరలేదనే సంగతి ఎవ్వరూ విస్మరింపరాదు. ఏ ఒక పక్షం తరపునా మనం ఇక్కడ పనిచేయడానికి రాలేదు. భారతదేశంలో ఉన్నట్టి నలభైకోట్లజనాభానూ మనస్సులో ఉంచుకొనే మనం ఏపనైనా చేయాలి. మనంఅందరం ఏదోఒక పార్టీకి చెందినవారమే. అయా పార్టీల లోపల ఉంటూనూ, వాటిలో పనిచేస్తూ ఉండవచ్చును. కాని పార్టీలను మరచిపోయి దేశంకోసరం పనిచేయవలసిన సమయంవస్తుంది. మన దేశం ఒక ముఖ్య భాగమైన అఖిల ప్రపంచం గురించే ఆలోచించవలసిన సమయంకూడా రావచ్చు. ఈరాజ్యాంగపరిషత్ వ్యవహారానికి సంబంధించినంతవరకు మనం మన అల్ప అపేక్షలను మన పార్టీలను మరచి, మనం ఎదుర్కొనవలసినట్టి ప్రధానమైన, క్లిష్టమైన సమస్యలను విశాలదృష్టితో ఎక్కువ ఓర్పు, సహనంతో, ప్రయోజనకరమైన మార్గాల ననుసరించి మనశక్తికి తగినట్టుగా ఈ ప్రాచీన దేశానికి తగినట్టుగా, పరిష్కరించవలసిన, పరిష్కారానికి పూనుకోవలసిన సమయం వచ్చింది. ప్రపంచం, మనం నడుచుచుకోవలసిన విధంగా నడుచుకొన్నామని గుర్తించునట్లు వ్యవహరించాలి.

"ఈనాడు ఇక్కడ ఉండవలసిన వారిలో కొనివారు మర్యాదకరున్నారు. ఈ మహాసభ ప్రారంభమైనది లగాయతు, అనుక్షణమనోవీథుల్లో ఉన్నట్లే మీమనస్సులోనూ ఉన్నాడని అనుకొంటాను. మనజాతిమహావాణుకుడు, మనజాతిసృష్టికర్త, భారతభాగ్యవిధాత, ఈ పరిషత్తు నిర్మాణానికి కారణభూతుడైన, ఇంకముందు నిర్మాణం కొనసాగే అనేకములకు శిల్పాచార్యుడుగా నున్నవాడు. తనలక్ష్యసిద్ధికోసరం ఈదేశం మారుమూలనిర్వికారంగా కృషిచేస్తూ ఉన్నాడు. ఆయన శారీరకంగా ఇక్కడలేకున్నా ఆయన మన స్వంతా ఆయన ఆధ్యాత్మికశక్తి ఈ భవనాన్ని ఆవరించి ఉందనే అనుకుంటాను. (దీర్ఘతర హర్షధ్వనులు.)

"నేను ఇప్పుడు ఇక్కడ నిలబడి ఉండగా అనేక విషయాలు, నన్ను ఆవరించినటు, ఆవహించినట్లు తోస్తున్నవి. ఒక శకాంతమున ఉన్నాం మనం ఇప్పుడు. బహుశతాబ్దాలనాడే మనం ఒక సమరంలో ప్రవేశించాం. ఈ సమయంలో నా మనస్సు భారత ప్రాచీన బౌద్ధత్వం పైకి మళ్లుచున్నది. యాభై శతాబ్దాలు, అయిదువేల సంవత్సరాలనాటి భారత ప్రాచీన చరిత్ర మనస్సుపై వస్తున్నది. ఈ సమయం నాకు ఉత్సాహాన్నిస్తున్నది. నా కెంతో ప్రోత్సాహకరంగా ఉంది. అయినా ఒక విధంగా కుంగదీస్తూ ఉంది. మన ప్రాచీన ప్రాభవానికి అస్తమయమై ఉన్నాడా అనే సందేహం కలిగింది. ఇంకరానున్న ముందు యుగాన్ని ఆలోచిస్తే మహోన్నతమైన భూతకాలానికీ, అంతికంటే ఉన్నతమైన వెలయగల భవిష్యత్తుకూ మధ్యన కరవాలపు అంచులవలె నున్న ఈ వర్తమానంలో నిలబడితే భూతవర్తమానాలను, ఈ బ్రహ్మాండమైన శౌర్యాన్ని తలంచుకొని కృంగిపోతూ ఉన్నాను.

"ఇది భారతేతిహాసంలో విపరీతమైన ఘడియ. భూతకాలంనుండి భవిష్యత్తుపైపోవుటకు సంధ్యా సమయంగా ఉన్న ఈ తరుణంలో ఏదో ఇంద్రజాలం ఉన్నట్టు అనుభవిస్తున్నాను. రాత్రిపగలుగా మారు సమయంలో, మేఘావృతమైనన్న ఆకాశం క్రమంగా నిర్మలమై భాస్కరుని శాంతిని వెదజల్లు సమయంలో మనం పోరాడే అనుభూతిని నేనీ సమయంలో పొందుతూఉన్నాను. కనుకనే నా భావాలన్నింటినీ నివేదించడానికి మీకు ఈ నాలుగు మాటలూ చెప్పడానికి శాంతి ఇబ్బందిపడుతూ ఉన్నాను. గతాన్ని తల్చుకుంటే మహాపురుషులు అవతరించడం, అంతరించడం గుర్తుకు తనల్లుంది. మనతోపాటు స్వాతంత్ర్యసాధనకు కష్టాలుపడిన వారెందరో ఇంక లేరే అనే భావంతో హృదయం భారమైపోతున్నది."

తన తీర్మానానికి ప్రతిపాదింపబడిన అనేక సవరణలను గురించి మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఇలాగన్నాడు:

"ఇది రాజ్యాంగపరిషత్తు. కనుక, ఇంతకుముందు ఏర్పడిన రాజ్యాంగపరిషత్తులు తలంపునకు వస్తున్నవి. ఆ పరిషత్తుల్లో ఏం జరిగిందో జ్ఞాపకానికి వస్తున్నవి. అమెరికను జాతీయ విధానం ఆధారం సమావేశమై, శతాబ్దాల తరబడిని తట్టుకొని మొక్కవోక చెక్కుచెదరక నిలబడగల రాజ్యాంగాన్ని తయారుచేసే రోజుల్లో జరిగిన సంఘటనలు స్ఫురణకు వస్తున్నవి. ఆ రాజ్యాంగం పైతయారైనట్టి ఆ గొప్ప జాతిని గురించి ఆలోచిస్తున్నాను. 150 సంవత్సరాలక్రితం జరిగిన ఆ మహావిప్లవం అనంతరం, ఆ సుందర, గంభీర, లావణ్యనగరమైన పారిస్‌లో సమావేశమైన ప్రజాపరిషత్తు, స్వాతంత్ర్యత్రిశోసరం ఆ పరిషత్తు సాగించిన అనేక పోరాటాలు, ఆ రాజ్యాంగపరిషత్తు ఎదుర్కొన్న కష్టాలు, గుర్తుకు వస్తున్నవి. రాజు, ఇతర అధికారులు ఆ పరిషత్తు సమక్షాన్ని ఏ విధంగా అడ్డయత్నించిందీ, వాటన్నింటినీ అలక్ష్యంచేసి అది ఎలా ముందుకుసాగిందీకూడా విచారిస్తున్నాను. ఇన్ని ఇబ్బందులు ఏర్పడినప్పుడు ఆఖరుకు ఉంటానికి, సమావేశాన్ని జరుపుకోడానికి కూడా భవనాల నిరాకరించినప్పుడు పరిషత్తు సభ్యులు ఒక టెన్నిస్ కోర్టులో సమావేశమై ప్రమాణాన్ని స్వీకరించడాన్నీ సభ్యులు మరచిపోలేదనుకొంటాను. ఆ ప్రమాణం "టెన్నిస్‌కోర్టు ప్రమాణం" గా కీర్తిల్లింది. చెలామణి అయింది.

"రాజులు అడ్డు తగిలినా, ఇతరులు అవరోధాలు కలిగించినా, వారు తాము తలపెట్టిన మహాకార్యాన్ని పూర్తిచేసే వరకూ చలించలేదు; మనంకూడా అదే భావంతో, అదే తత్వంతో ఇక్కడ సమావేశమైనామనీ, ఇకముందు ఈ భవనంలో సమావేశమైనా లేక వీధుల్లో సమావేశమైనా, అందరంచేరి, కలసి మనం పరిపూర్తి అయ్యేవరకూ ఇలా ముందుకు సాగుతూ ఉంటామనే అనిస్తున్నాను. (దీర్ఘతర హర్షధ్వనులు.)

"ఇటీవల, మనకళ్లఎదుటసాగిన మహావిప్లవాన్ని, ఒక నూతన రాజ్యనిర్మాణానికి కారణభూతమైన క్రాంతిని విశ్లేషిద్దాం. రష్యాలో, సాగినవిప్